నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్శైన జర్నలిజం
సోమవారం 18 మే 2026

పెంబల జానయ్య ఆధ్వర్యంలో మరణించిన

పందుల గిరి కుటుంబానికి ఆర్థిక సాయం

మునుగోడు, మే 17 (నినాదం): మునుగోడు పట్టణానికి చెందిన పందుల గిరి తండ్రి మారయ్య అకాల మరణం చెందడం జరిగింది.వారి కుటుంబాన్ని బిజెపి మండల కమిటీ పరామర్శించి మండల అధ్యక్షులు పెంబల జానయ్య ఆధ్వర్యంలో బిజెపి జిల్లా నాయకులు గోలి లింగస్వామి సహకారంతో 50 కేజీల బియ్యం వారి కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పగిళ్ల బిక్షం, జిల్లా అధికార ప్రతినిధి నరేందర్, సీనియర్ నాయకులు బొలుగూరి రమేష్, మైనార్టీ మోర్చా జిల్లా నాయకులు మజీద్, మండల ప్రధాన కార్యదర్శి అక్కెనపల్లి సతీష్, మండల్ నాయకులు బీసం కృష్ణ , పెరుమాళ్ళ రాము, పల్లగొని సురేష్ ,వార్డ్ నెంబర్ పందుల స్వామి, పందుల గాలయ, పందుల హనుమంతు, బూత్ అధ్యక్షులు పోలే వెంకటేశ్వర్లు, బొజ్జ రాములు, పిట్టల రాములు, కదారి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై

సమీక్ష సమావేశానికి అందరూ హాజరు కావాలి

మండల పరిషత్ అభివృద్ధి అధికారి యుగంధర్ రెడ్డి

మునుగోడు, మే 17 (నినాదం): మునుగోడు మండల కేంద్రంలోని ప్రజా పరిషత్ కార్యాలయంలో, సోమవారం ఉదయం 10:30 గంటలకు మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో, మండలంలోని మండల స్థాయి అధికారులు, గ్రామ సర్పంచులు మరియు పంచాయితీ కార్యదర్శులతో త్రాగు నీటి సరఫరా సంబంధిత అంశాలు ఇతర వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష సమావేశం నిర్వహించబడుతుంది. కావున సంబంధిత మండల అధికారులు, సర్పంచులు, మరియు పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది మండలంలోని అందరూ సకాలంలో హాజరు కావాలని, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, యుగంధర్ రెడ్డి తెలిపారు.

టీయూడబ్ల్యూజే (ఐజేయూ) హనుమకొండ జిల్లా నూతన కమిటీ ఎన్నికల ఫలితాలు.



హనుమకొండ, మే17, (నినాదం): టీయూడబ్ల్యూజే (ఐజేయూ) హనుమకొండ జిల్లా నూతన కమిటీ ఎన్నికలు ఆదివారం గ్రేటర్ ప్రెస్ క్లబ్ కార్యాలయంలో జరిగాయి. ఈ ఎన్నికల్లో విజేత లేని వారి వివరాలను ఎన్నికల అధికారి కంకణాల సంతోష్ ప్రకటించారు. అధ్యక్షుడిగా గడ్డం కేశవమూర్తి, కార్యదర్శిగా ఊటుకూరి సీతారామారావు (సాయి), కోశాధికారిగా పొడిశెట్టి విష్ణువర్ధన్, ఉపాధ్యక్షులుగా దండుమోహన్, ఇమ్మడి ప్రసాద్, గునిశెట్టి విజయభాస్కర్, అల్లె రామారావు, సహాయ్ కార్యదర్శులుగా జి. బాలరాజు, గన్ను సంతోష్ కుమార్, బోయిని భిక్షపతి, ఎండీ ఖాదర్ పాషా, కార్యవర్గ సభ్యులుగా డి.రాధాకృష్ణ, జి.రామా నుజం, ఆర్వీ దామోదర్, పి.ప్రదీప్ రాజ్, ఎండీ జమాలొద్దిన్, ఎ. సాంబశివరాజు, ఎండీ ఉస్మాన్ పాషా, ఎండీ ఫజర్ ఉర్ రహమాన్, ఎ.విష్ణువర్ధన్ రాజు, ఆర్. శ్రీధర్, ఎం.ఓదెలు, ఓదెల.శివకుమార్, కొట్టె. సుధాకర్, పులికంటి రాజేందర్, ఎం. సంతోష్ కుమార్, ఇ.జగన్, ఏ.కొమ్మాలు ఎన్నికైనట్లు ప్రకటించారు. అధ్యక్షుడు, కార్యదర్శి హోదాలకు ఎన్నిక జరగ్గా, మిగతా కార్యవర్గం అంతా ఏకగ్రీవంగా ఎన్నికైంది.జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల సాధనే ధ్యేయంగా నూతన కమిటీ బాధ్యతాయుతంగా పనిచేస్తుందని ఈ సందర్భంగా ఎన్నికల అధికారి ఆకాంక్షించారు. కొత్తగా ఎన్నికైన కార్యవర్గానికి జిల్లాలోని పలువురు సీనియర్ జర్నలిస్టులు, పాత్రికేయ మిత్రులు అభినందనలు తెలిపారు.కాగా అధ్యక్షుడు, కార్యదర్శి పదవులకు ఎన్నిక జరగ్గా మొత్తం 407 ఓట్లకు గాను 217 ఓట్లు పోలయ్యాయి.అధ్యక్షులు గా పోటీ పడ్డ గడ్డం కేశవమూర్తి కి 208 ఓట్లు రాగా, తన ప్రత్యర్థి గుంటి విద్యాసాగర్ కు 4 ఓట్లు వచ్చాయి. 5 ఓట్లు చెల్లలేదు. దీంతో తన ప్రత్యర్థి గుంటి విద్యాసాగర్ పై 204 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. కార్యదర్శి గా పోటీచేసిన ఉట్కూరు సాయిరాం కు పోలైన 217 ఓట్లలో 204 ఓట్లు రాగా ప్రత్యర్థి మేరుగు రాజేంద్రప్రసాద్ కు 7 ఓట్లు లభించగా, 6 ఓట్లు చెల్లలేదు. తన ప్రత్యర్థి మెరుగు రాజేంద్ర ప్రసాద్ పై ఉట్కూరు సాయిరాం 197 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు.రెండురోజులుగా ఎంతో ఓపికతో ఎన్నికలు నిర్వహించిన ఆర్వో కంకణాల సంతోష్ మరియు ఏఆర్వోలు, అబ్జర్వర్లుగా వ్యవహరించిన గాడిపెల్లి మధు, పీవీ మదన్ మోహన్, పిన్నా శివకుమార్, వల్లాల వెంకటరమణ, పెండెం వేణుమాధవ్ లను, సహాయకులను రాష్ట్ర అధ్యక్షులు కే విరాహత్ అలీ, ప్రధాన కార్యదర్శి కే రామనారాయణ లు అభినందించారు.

పేకాట ఆడుతున్న ఆరుగురు వ్యక్తుల అరెస్ట్

-రూ.25,650 నగదు స్వాధీనం

-3 ద్విచక్ర వాహనాలు, 6 సెల్‌ఫోన్లు సీజ్



తొర్రూరు, మే 17(నినాదం న్యూస్): తొర్రూరు పట్టణంలో పేకాట ఆడుతున్న తొర్రూరు గ్రామానికి చెందిన ఆరుగురు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ.25,650 నగదు, 3 ద్విచక్ర వాహనాలు, 6 సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు తొర్రూరు ఎస్సై మహేందర్ రెడ్డి తెలిపారు. పట్టణంలో అక్రమ కార్యకలాపాలపై కఠిన చర్యలు కొనసాగుతాయని ఆయన హెచ్చరించారు.

రాష్ట్రస్థాయి ప్రతిభను చాటిన సౌజన్యకు

ప్రభుత్వం నగదు ప్రోత్సాహం

-అభినందించిన స్పెషల్ ఆఫీసర్ స్వప్న

సుల్తానాబాద్, మే 17(నినాదం): ఇంటర్మీడియట్ సెకండియర్ పరీక్షల్లో 994 మార్కులు సాధించి రాష్ట్రస్థాయి ప్రథమ స్థానం నిలిచిన సౌజన్యకు రాష్ట్ర ప్రభుత్వం నగదు ప్రోత్సాహక బహుమతి అందజేశారని కేజీ బీవీ స్పెషల్ ఆఫీసర్ ఎం స్వప్న సంతోషం వ్యక్తం చేశారు.ఎం సి హెచ్ ఆర్ డి జూబ్లీ హిల్స్, హైదరాబాద్ లో ని ర్వహించిన రాష్ట్రస్థాయి విద్యా విజయోత్సవాల్లో భాగంగా ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరంలో స్టేట్ మార్కు సాధించినటువంటి సుల్తానాబాద్ మండలం భూపతిపూర్ కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం విద్యార్థిని బట్టు సౌమ్యకు రాష్ట్ర ప్ర భుత్వ సలహాదారు కే కేశవరావు కాలేజ్ ఉ టెక్ని కల్ ఎడ్యుకేషనల్ కమిషనర్ శ్రీ దేవసేన చేతుల మీదుగా 25 వేల నగదు బహుమతిని అందజేశా రు. తాజాగా వెలువడిన ఇంటర్మీడియట్ సెకండ్ ఇయర్ పరీక్షల్లో 1000 మార్కులకు గాను 994 మార్కులు సాధించి సౌజన్య రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా ఈ వి ద్యార్థినిని రాష్ట్ర ప్రభుత్వం నగదు ప్రోత్సాహక బ హుమతి అందజేసి సత్కరించింది. అలాగే, ఎస్. కవిత సిఆర్టి ఇంగ్లీష్ 100 శాతం ఎఫ్ ఆర్ ఎస్ (హాజరు) నమోదు చేసినందుకుగాను ప్రశంసా పత్రాన్ని అందజేశారు. సౌమ్య స్టేట్ ర్యాంకు తీసు కువచ్చి తీసుకురావడం కేజీబీవీకి గర్వకారణమని, ఉపాధ్యాయుల సమిష్టి కృషి వలన ఇది సాధ్యమైందన్నారు.

చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే పీడీ యాక్ట్

- బిసీపీ అంబర్ కిషోర్ ఝూ

మంచిర్యాల, మే 17(నినాదం): ఎవరైనా వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే పీడీ పెట్టేందుకు వెనుకాడబోమని రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝు పేర్కొన్నారు. పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల జోన్, మంచిర్యాల పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో హమాలీవాడ పోచమ్మ గుడి ప్రాంతంలో శనివారం రాత్రి కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించారు. పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ పర్యవేక్షణలో మంచిర్యాల డీసీపీ ఎ. భాస్కర్ ఐపీఎస్, ఏసీపీ ఆర్. ప్రకాష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరి గింది. ఈ కార్యక్రమంలో భాగంగా గంజా యి అక్రమ రవాణా,నిల్వ, సరఫరాపై ప్రత్యేక నిఘా, నేరాల నియంత్రణ, శాంతి భద్రతల పరిరక్షణ కోసం అనుమానాస్పద ప్రాంతాలు, ఇళ్లలో తనిఖీలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా సీపీ కాలనీ ప్రజ లతో ప్రత్యక్షంగా మాట్లాడి స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఏదైనా సమస్య లేదా చట్టవ్యతిరేక కార్యకలాపాలకు సంబంధించిన సమాచారం ఉన్నప్పుడు డయల్100కు లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందిస్తే వెంటనే స్పందిస్తామని తెలిపారు.నేరాల నియం త్రణకు ప్రజల సహకారం ఎంతో అవసర మని పేర్కొన్నారు.సీపీ మాట్లాడుతూ, గతంలో రాత్రివేళల్లో పోలీసులు పిలిస్తే ప్రజలు దూరంగా వెళ్లిపోయేవారని, ప్రస్తుతం పోలీసుల పిలుపుకు స్పందించి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరుకావడం ఆనందంగా ఉందన్నారు.ప్రజలు పోలీసు లతో మాట్లాడడం,వారి విధులను అర్థం చేసుకోవడం మంచి పరిణామమని తెలిపారు. ప్రజలు, పోలీసుల మధ్య సమన్వయం బలపడితే సమాజంలో నేరాల నియంత్రణ మరింత సమర్థవంతంగా జరుగుతుందని పేర్కొన్నారు.ఇతర రాష్ట్రాలకు చెందిన వారికి ఇళ్లు అద్దెకు ఇచ్చినా లేదా పనుల్లో పెట్టుకున్నా వారి పూర్తి వివరాలు సేకరించాలని సూచించారు. అనుమానాస్పద వ్యక్తుల సమాచారం పోలీసులకు అందించాలని కోరారు. కొందరు ఇతర ప్రాంతాల నుంచి వచ్చి నేరాలకు పాల్పడుతున్న సందర్భాలు ఉన్నాయని, అందువల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. మహిళల భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని, షీ టీమ్‌లు, భరోసా సెంటర్లు నిరంతరం పనిచేస్తున్నాయని సీపీ తెలిపారు. మహిళలు వేధింపులు, హింసకు గురైతే వెంటనే డయల్ 100కు సమాచారం అందించాలని సూచించారు. అవసరమైతే షీ టీమ్ సిబ్బందిని పంపించి సహాయం అందిస్తామని చెప్పారు. భయరహిత,ప్రశాంత వాతావరణం కల్పించడం పోలీస్ శాఖ బాధ్యత అన్నారు. గంజాయి వంటి మాదకద్రవ్యాలను ఇతర ప్రాంతాల నుంచి తీసుకువచ్చి యువతను వ్యసనాలకు గురిచేస్తున్నారని,ఇది చట్టవిరుద్ధమైన చర్య అని హెచ్చరించారు. గంజాయి అక్రమ రవాణా,నిల్వ, విక్రయాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, అవసరమైతే రౌడీషీట్లు ఓపెన్ చేసి పీడీ యాక్ట్ అమలు చేస్తామని స్పష్టం చేశారు.యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచిస్తూ, వ్యసనాలకు గురైన వారికి ప్రభుత్వ సహకారంతో మెడికల్ కళాశాలలో ప్రత్యేక డీఅడిక్షన్ వార్డులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.అవసరమైతే అలాంటి వారిని చికిత్స కోసం అక్కడికి పంపిస్తామని పేర్కొన్నారు.రాబోయే బక్రీద్ పండుగ నేపథ్యంలో పోలీస్ అధికారులకు ప్రత్యేక ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. మత సామరస్య వాతావరణంలో శాంతియుతంగా పండుగలు జరుపుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల డీసీపీ ఎ.భాస్కర్ ఐపీఎస్, ఏసీపీ ఆర్.ప్రకాష్, సీఐలు ప్రమోద్ రావు, రమణమూర్తి,ఆకుల అశోక్,మహిళా పోలీస్ స్టేషన్ సీఐ సత్యనారాయణ, ఎస్సైలు,కార్పొరేటర్లు నల్ల శంకర్,పూదరి ప్రభాకర్,సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ షాపుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

20 న దేశవ్యాప్త మెడికల్ షాపుల బందుకు పిలుపు

పెద్దపల్లి రూరల్ మే 17(నినాదం): తమ న్యాయమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ, అఖిలభారత కెమిస్టులు,డ్రగ్గిస్టుల పిలుపుమేరకు ఆదివారం రోజున గోదావరిఖనిలో బందు పోస్టర్ను ఆవిష్కరించడం జరిగిందని, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు మాదూరి వినోద్ కుమార్,ప్రధాన కార్యదర్శి రాజేందర్ తెలిపారు.అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ,తమ న్యాయమైన డిమాండ్ ల పరిష్కారానికై ఈ నెల 20న దేశవ్యాప్త మెడికల్ షాపుల బందును నిర్వహిస్తు న్నామని,దీనికి పెద్ద పల్లి జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని మెడికల్ షాపులు బంధు నిర్వహించి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ఆన్‌లైన్ మందుల అమ్మకాలు, నియంత్రణ లేకుండా ఆన్‌లైన్‌లో మందులు అమ్ముతున్నారనీ, డాక్టర్ చీటీ లేకుండా కూడా మందులు ఇస్తున్నారని,భారీ డిస్కౌంట్ల పేరిట కార్పొరేట్ కంపెనీలు, ఆన్‌లైన్ యాప్‌లు 30-70% డిస్కౌంట్లు ఇవ్వడం వల్ల చిన్న మెడికల్ షాపులు నష్టపోతున్నాయనీ,కల్తీ ఔషధాలు నకిలీ,నాసిరకం మందులను నియంత్రించాలని,డాక్టర్ చీటీ దుర్వినియోగం చేస్తూ ఆన్‌లైన్‌లో ఒకే చీటీని పదేపదే వాడేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సమస్యలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే పరిష్కరించాలని లేనియెడల ఆందోళన కార్యక్రమాలు తీవ్రతరం చేస్తామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పలు మెడికల్ షాప్ లో యజమానులు పాల్గొన్నారు.

కలిసికట్టుగా పోరాడితేనే రాజ్యాధికారం మున్నూరు కాపులదే

ఐక్యత సమావేశంలో కాపు నేతల పిలుపు

పెద్దపల్లి రూరల్,మే 17(నినాదం): రాజ్యాధికారంలో సముచిత వాటా కోసం ఐక్యంగా పోరాడాలని మున్నూరు కాపుల ఐక్యత సమావేశంలో కాపునేతలు పిలుపునిచ్చారు. ఆదివారం జిల్లా కేంద్రలో నిర్వహించిన మున్నూరు కాపు సమావేశంలో సామాజిక, రాజకీయ,ఆర్థిక సాధికారత కోసం మున్నూరు కాపులు ఐక్యతతో ముందుకు సాగాలని నాయకులు పిలుపునిచ్చారు.మున్నూరు కాపులకు చట్టసభల్లో జనాభా ప్రాతిపదికన సముచిత ప్రాతినిధ్యం కల్పించాలని,నామినేటెడ్ పదవుల్లో తగిన వాటా ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.రాజకీయంగా, సామాజికంగా బలపడాలంటే అన్ని వర్గాలను కలుపుకొని సంఘటితంగా పోరాటం చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. రాజ్యాధికారంలో భాగస్వామ్యం సాధించాలంటే ముందుగా మున్నూరు కాపులు ఆర్థికంగా బలోపేతం కావాలని,విద్యా, ఉద్యోగ రంగాల్లో మరింత ముందుకు రావాలని నాయకులు సూచించారు. రాష్ట్రంలో మున్నూరు కాపుల జనాభాను తక్కువగా చూపు తున్నారంటూ ఆందోళన వ్యక్తం చేసారు.వాస్తవ జనాభా ఆధారంగా రిజర్వేషన్లు, సంక్షేమ పథకాలు అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా మున్నూరు కాపులకు మంత్రి వర్గంలో స్థానం కల్పించాలని కూడా వారు డిమాండ్ చేశారు. సమావేశంలో పెద్దపల్లి జిల్లా మున్నూరు కాపు సంఘం ఇంచార్జ్ ఈసంపల్లి వెంకన్న పటేల్,రాష్ట్ర ఉపాధ్యక్షుడు,పెద్దపల్లి మాజీ మున్సిపల్ చైర్మన్ ఎలువక రాజయ్య, మున్నూరు కాపు యూత్ రాష్ట్ర కన్వీనర్,ఆకుల స్వామి వివేక్ పటేల్, అమిరిశెట్టి రామస్వామి,జడల సురేందర్ పటేల్,మల్లా రాజేశం, శ్రీధర్ పటేల్,ఆకుల కిరణ్ పటేల్ మంథని నియోజకవర్గ కోఆర్డినేటర్, వెంకన్న పటేల్,మంథని మార్కెట్,కొత్త శ్రీనివాస్,పాక్స్ చైర్మన్,మంథని, తదితరులతో పాటు ప్రజా ప్రతినిధులు, మున్నూరు కాపు సర్పంచులు, కౌన్సిలర్లు,మాజీ సర్పంచులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఘనంగా ముగిసిన విద్యా వారోత్సవాలు

మంథని టౌన్ మే 17 (నినాదం): మంథని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆదివారం "ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక" విద్యా వారోత్సవాల 7వ రోజు ఘనంగా ముగిశాయి. ఇందులో భాగంగా ఇన్స్టిట్యూషనల్ అకాడమిక్ ఎక్సలెన్స్, వ్యాలిడిక్టరీని దిగ్విజయంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జై కిషన్ ఓజ మాట్లాడుతూ విద్యా వారోత్సవాలను నిర్వహించడం వలన కళాశాల నిర్వహణలో పూర్వ విద్యార్థులను, తల్లిదండ్రులను ప్రోత్స హించడం ద్వారా కళాశాల గుర్తింపుకు ప్రాధాన్యత ఏర్పడిందన్నారు. కళాశాల మెరిట్ విద్యార్థుల వివరాలను తెలియజేయడం ద్వారా కళాశాల పట్ల గౌరవం పెరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మాదాడి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ కళాశాల ఏర్పాటుకు జరిగిన కృషిని గురించి వివరించారు. అనంతరం కళాశాల నుండి ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపికైన విద్యా ర్థులను, పీజీ, బీఈడీ, ఉన్నత విద్యాభ్యాసానికై వివిధ యూని వర్సిటీలలో సీటు పొందిన విద్యార్థులను, గత సంవత్సర కళాశాల టాపర్లను శాలువాలతో సత్కరించి మెమెంటోలను అందజేశారు. అలాగే పూర్వ విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ ను, సిబ్బందిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో కొండెల మారుతి, బెజ్జంకి డిసెంబర్, సర్పంచ్ లక్కాకుల సత్యనారాయణ, వైస్ ప్రిన్సిపాల్ పరిశయ్య, కళాశాల అధ్యాపకులు, సిబ్బంది,విద్యార్థినీ ,విద్యార్థులు పాల్గొన్నారు.

20న మెడికల్ షాపులు బంద్

-బిఈ ఫార్మసీ విధానాన్ని రద్దు చేయాలి

మంచిర్యాల, మే 17(నినాదం): రోగులకు అవసరమైన మందులు విక్రయించే విధానంలో ఈ ఫార్మసీ విధానాన్ని రద్దు చేయాలని జిల్లా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు, కార్యదర్శి, కోశాధికారులు చంద్రశేఖర్ రావు, సుధాకర్, రాజేంద్రప్రసాద్ లు పేర్కొన్నారు. ఈ ఫార్మసీ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ ఈనెల 20న దేశవ్యాప్తంగా ఒక రోజు బందుకు పిలుపునిచ్చారు. ఆదివారం నస్పూర్ ప్రెస్ క్లబ్ లో బందుకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈఫార్మ సీలు, ఆన్ లైన్ మందుల విక్రయాలకు నిరసనగా ఈనెల 20న దేశవ్యాప్తంగా మెడికల్ షాపుల బంద్ కు ఆలిండియా ఆర్గనైజేషన్ ఆఫ్ కెమిస్ట్స్ అండ్ డ్రగిస్ట్స్ (ఏఐఓసీడీ) పిలుపుని చ్చిందని ఈ బంద్ కు తెలంగాణ కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ సంపూర్ణ మద్దతు తెలుపుతుందని పేర్కొన్నారు. ఆన్ లైన్ ద్వారా ఎలాంటి భౌతిక తనిఖీలు లేకుండా మందు లు విక్ర యించడం వల్ల ప్రజారోగ్యానికి తీవ్ర ముప్పు వాటి ల్లుతోందని ఆందోళన వ్యక్తం చేసింది. ఒకే ప్రిస్క్రిప్షన్ ను పలు మార్లు ఉపయోగించి మందులు పొందే అవకాశం ఉండటంతో సమస్యలు తలెత్తుతాయని పేర్కొన్నారు. ఆన్లైన్లో నియంత్రణ లేకుండా మందులు కొనుగోలు చేయడం ద్వారా ప్రజలు, యువత తీవ్ర అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటారని పేర్కొన్నారు. దీనివల్ల మత్తు పదా ర్థాల వినియోగం పెరుగుతుందని కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్పొరేట్ సంస్థలు భారీ డిస్కౌంట్లతో మందులను విక్రయిస్తూ మార్కెట్ సమతుల్యతను దెబ్బతీస్తున్నా యని మండిపడ్డారు. మన దేశంలో దీనివల్ల గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో దశాబ్దాలుగా సేవలు అందిస్తున్న చిన్న మెడికల్ షాపుల మనుగడ ప్ర శ్నార్థకంగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కోవిడ్ సమయంలో అత్యవసర పరిస్థితుల కోసం జారీ చేసిన జీవో 220(ఈ)ని ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఆన్లైన్ మందుల విక్రయాలపై సరైన నియంత్రణ అమలు చేసి ఫార్మసీ వ్యవస్థను రక్షించడమే కాకుండా ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని సూచించారు. ఒక రోజు మెడికల్ షాప్ బందుకు ప్రజలు సహకరించాలని కోరారు. మందులు అత్యవసర పరిస్థితుల్లో అవసరం ఉంటే 9849108736, 9866223544, 9247393239, 9849705767 ఈ నెంబర్లకు కాల్ చేయాలని తెలిపారు. విధానాన్ని ఆన్ లైన్ విక్రయాలపై ప్రభుత్వం కఠిన నిబంధనలు తీసుకురాకపోతే ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు విష్ణువర్ధన్ రెడ్డి, సమ్మయ్య, మెడికల్ షాప్ యజమానులు రమణారెడ్డి, రవీందర్, వెంకటేష్, తిరుపతి, రమేష్, కుమార్, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

మన ఊరు- మన దంత ఆరోగ్యంతో

ప్రతి పల్లెను పలకరిస్తున్న టిడిఎస్ఏ

-చైర్మన్ బాలసాని మణిదీప్ గౌడ్

సుల్తానాబాద్, మే 17 (నినాదం); తెలంగాణ డెంటల్ స్టూడెంట్స్ అసోసియేషన్ (టి డిఎస్ఏ) ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహి స్తున్న మన ఊరు - మన దంత ఆరోగ్యం కార్యక్ర మానికి గ్రామీణ ప్రాంతాల ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోంది. గ్రామీణ ప్రజల్లో దంత ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడం, ఉచిత దంత పరీక్షలు నిర్వహిం చడం, అవసరమైన మందులు అందించడం లక్ష్యంగా టిడిఎస్ఏ ఈ కార్యక్రమా న్ని చేపట్టింది. ఈ కార్యక్రమాన్ని టిడిఎస్ఏ చైర్మన్ బాలుసాని మణిదీప్ తన స్వగ్రామమైన శివపల్లి గ్రామంలో ప్రారంభించారు. అనంతరం తెలంగాణ వ్యా ప్తంగా టిడిఎస్ఏ దత్తత తీసుకున్న పలు గ్రా మాల్లో ఈ సేవా కార్యక్రమాలను విస్తరించారు. కొంరంభీం ఆసిఫాబాద్ జిల్లాలోని కాగజ్‌నగర్ మండలంలోని రాస్పల్లి బెజ్జూరు మండలంలోని బారెగూడ పెంచి కలపేట్ మండలంలోని ఎల్క పల్లి సిర్పూర్ మం దలంలోని పెద్దబండ అచ్చెల్లి గ్రామాల్లో ప్రత్యేక దంత వైద్య శిబిరాలు నిర్వహిం చారు. అలాగే నిజామాబాద్ జిల్లా లోని నవీపేట్ మండలం జానేపల్లి గ్రామం, రాజన్న సిరిసిల్ల జి ల్లాలోని చెందుర్తి మండలం బండపల్లి గ్రామాల్లో కూడా ఈ కార్య క్రమాన్ని విజయవంతంగా చే పట్టారు. ఈ గ్రామాల్లో నిర్వహించిన దంత వైద్య శిబిరాల ద్వారా మొత్తం 3,500 మందికి పైగా ప్రజలకు ఉచిత దంత పరీక్షల నిర్వహించి, అ వసర మైన మందులను పంపిణీ చేశారు. అంతే కాకుండా దంత సంరక్షణ, నోటి పరిశుభ్రత, దంత వ్యాధుల నివారణ వంటి అంశాలపై ప్రజలకు అవ గాహన కల్పించారు.గ్రామీణ ప్రాంతాల్లో దంత ఆరోగ్య సేవలను మరింత విస్తరించేందుకు టిడి ఎస్ఏ కట్టుబడి ఉందని, రాబోయే రోజుల్లో తెలం గాణ వ్యాప్తంగా 100 గ్రామాల్లో మన ఊరు - మన దంత ఆరోగ్యం" కార్యక్రమాన్ని నిర్వహించే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని, టిడిఏ స్ఏ ప్రతినిధులు తెలిపారు.గ్రామీ ణ ప్రజల ఆ రోగ్యాభివృద్ధికి కృషి చేస్తున్న టిడిఎస్ఏ సేవా కార్యక్రమాలను స్థానిక ప్రజలు, యువత, గ్రామ పెద్దలు అభినందిస్తున్నారు.

పోచమ్మ తల్లి ఆశీస్సులతో

ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి

-మంచిరామి సర్పంచ్ ఉప్పు లక్ష్మి

-మహిళలు భక్తిశ్రద్ధలతో అమ్మవారికి బోనాలు



సుల్తానాబాద్, మే 17(నినాదం): పోచమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసం తోషాలు సుభిక్షంగా ఉండాలని మంచి రామి స ర్పంచ్ ఉప్పు లక్ష్మి కోరారు. ఆదివారం సుల్తానా బాద్ మండలం మంచరామి గ్రామంలో మహిళలు భక్తి చేతలతో పోచమ్మ, రేణుకా ఎల్లమ్మ తల్లి బో నాల ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోషమ్మ తల్లి అమ్మవారిని గ్రామ సర్పంచ్ ఉప్పు లక్ష్మి ప్రత్యేకంగా దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు నగునూరి వెంకటలక్ష్మణ్, ఉపాధ్యక్షులు పూరేళ్ళ నరేష్, కోశాధికారి పురెల్ల శ్రీనివాస్‌తో పాటు కమిటీ సభ్యులు, గౌడ్ సంగం సభ్యులు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఆటోమొబైల్ చలివేంద్రం



పెద్దపల్లి రూరల్ మే 17(నినాదం): కాల్వ శ్రీరాంపూర్ మండలంలో ఈరోజు పర్యటిస్తున్న సందర్భంగా రోడ్ మార్గంలో ఆటో డ్రైవర్ సలీమ్ నిర్వహిస్తున్న ఆటోమొబైల్ చలి వేంద్రాన్ని గమనించిన మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ఆయనను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ, మండుతున్న ఎండల్లో ప్రయాణి కులకు,ప్రజలకు చల్లని తాగునీరు అందించడం ఎంతో గొప్ప సేవా కార్యక్రమమని పేర్కొన్నారు. చిన్న స్థాయిలో అయినా సమాజానికి ఉపయోగపడే విధంగా ముందుకు వచ్చి చలివేంద్రం నిర్వహించడం అభినందనీయమ న్నారు. ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఆటో డ్రైవర్ సలీమ్ చేస్తున్న సేవ ఇతరులకు ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు. ఇలాంటి సేవా కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.వారి వెంట మాజీ ఎం.పీ.పీ.నూనెటి సంపత్ యాదవ్, సర్పంచ్ సదాశివ్ రెడ్డి,జక్కె రవి,విష్ణువ ర్ధన్ ఉన్నారు.